# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

–జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:– 9705770909 సంప్రదించండి.

సంచిక : 1 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 1-4 -2025 | వెల : .రూ. 5.00



## స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలవాల్సిందే

- స్థానిక సంస్థల బలోపేతం బీజేపీకే సాధ్యం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్) కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి కుట్రలు చేసినా తెలంగాణలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను గెలుచుకున్నామని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రచారం చేసినప్పటికీ, ఓటర్లు బీజేపీకి మద్దతు తెలిపారని ఆయన వ్యాఖ్యానించారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన బీజేపీ ఆఫీస్

-మిగతా 2 లో




## హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు


### గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటుకు సుముఖం

- 2,300 మందికి ఉద్యోగ అవకాశాలు.
- దేశంలోనే తొలి జేసీసీ కార్యాలయం
- సీఎం రేవంత్ తో సంస్థ ప్రతినిధుల భేటీ

హైదరాబాద్, మార్చి 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్) : ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలలో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఏఈఈ) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. వాన్ గార్డ్ ప్రతినిధి బృందం సోమవారం

-మిగతా 2 లో





## ప్రజారోగ్యానికి 64 వేల కోట్లు ఖర్చు

- దారిద్ర్యరేఖ నుంచి 25 కోట్ల మందికి విముక్తి
- హిమాచల్ పర్యటనలో హోంమంత్రి అమిత్ షా

సిమ్లా, మార్చి 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్) : ప్రజారోగ్యం కోసం కేంద్ర ప్రభుత్వం 64 వేల కోట్లు ఖర్చు చేసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. సోమవారం హర్యానా హిసార్‌లో జరిగిన మహారాజా అగ్రసేన్ మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమిత్‌షా మోడీ ప్రభుత్వ విజయాలను ప్రస్తావించారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం

-మిగతా 2 లో



## 2న ఢిల్లీలో బీసీ సంఘాల ధర్నా

- 42శాతం రిజర్వేషన్ల ఆమోదానికి డిమాండ్
- ధర్నాలో పాల్గొననున్న రాహుల్ గాంధీ
- ధర్నా కోసం ఢిల్లీ వెళ్లనున్న రేవంత్ రెడ్డి, భట్టి

హైదరాబాద్, మార్చి 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్) : తెలంగాణలో బీసీల రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ శాసన సభ ఆమోదించిన బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని ఏప్రిల్ 2న ఢిల్లీలో బీసీ సంక్షేమ సంఘాలు మహాధర్నాకు పిలుపునిచ్చాయి. ఈ మహాధర్నాలో ఏఐసీసీ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసీసీ నేతలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఇతర మంత్రులు, బీసీ ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, బిర్ల ఐలయ్య, మక్కన్ సింగ్ రాజ్

-మిగతా 2 లో



## రాజీవ్ యువ వికాస్ పథకం గడువు పొడిగింపు

- 5 నుంచి 14 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటన
- అధికారులతో భట్టి వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్, మార్చి 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు పొడిగించినట్లు డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం

-మిగతా 2 లో



## ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం

### కాకినాడ, పోర్టు వద్ద జెండా ఊపిన ఉత్తమ్

కాకినాడ, మార్చి 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్) : :కాకినాడ పోర్టు నుంచి ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ రాష్ట్రానికి చెందిన బియ్యం వెళ్లాయి. ఫిలిప్పీన్స్‌కు 8 లక్షల టన్నుల బియ్యం ఇవ్వడానికి ఒప్పందం కుదిరింది.. ఈ ఒప్పందంలో భాగంగా తొలి విడతలో 12,500 టన్నుల బియ్యం పంపించారు..

-మిగతా 2 లో

## భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా..?

- హెచ్‌సీయూలో స్టూడెంట్స్ లాఠీచార్జ్ దారుణం
- పోలీసుల చర్యలతో భయానక వాతావరణం
- విద్యార్థులంటే ప్రభుత్వానికి మానవత్వం లేదా
- బీజేపీ కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆగ్రహం



హైదరాబాద్, మార్చి 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్) : భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలించాల్సిన గత్యంతరం ఏంవచ్చిందని, హెచ్‌సీయూలో స్టూడెంట్స్‌పై లాఠీచార్జ్ చేయడం దారుణమని బీజేపీ కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. సోమవారం మీడియాతో కేంద్రమంత్రి మాట్లాడుతూ.. హెచ్‌సీయూ భూములకు సంబంధించి మీడియాలో వచ్చిన

-మిగతా 2 లో

## దైవదర్శనానికి వచ్చిన మహిళపై దారుణం

### బంధువుపై దాడి..మహిళపై సామూహిక అత్యాచారం



నాగర్‌కర్నూల్, మార్చి 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్) : నాగర్‌కర్నూల్ జిల్లా ఊరుకొండ పేట ఆంజనేయ స్వామి దేవలయ సమీపంలో దారుణం జరిగింది. దైవదర్శనానికి వచ్చిన ఓ మహిళపై అదే గ్రామానికి చెందిన ఎనిమిది మంది యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. గత శనివారం ఓ కుటుంబం ఊరుకొండ ఆంజనేయ స్వామి దేవాలయానికి వచ్చింది. కుటుంబసభ్యులంతా స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. ఇంతలోనే ఆ కుటుంబంలోని ఓ మహిళ బహిర్భూమికి వెళ్లాల్సి వచ్చింది. దీంతో బంధువును వెంట పెట్టుకుని మహిళ బహిర్భూమికి వెళ్లింది. కానీ ఆ కుటుంబం వచ్చినప్పటి నుంచి ఆ ఊరలోని కొందరు వ్యక్తులు మహిళపై కన్నేశారు. అవకాశం కోసం ఎదురు చూశారు. మహిళ బహిర్భూమికి వెళ్తున్న

-మిగతా 2 లో

## ఛత్తీస్‌గఢ్ లో మరోమారు కాల్పులు

### ఎన్‌కౌంటర్‌లో మహిళా మావో రేణుక హతం



రాయ్‌పూర్, మార్చి 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్) సోమవారం ఉదయం ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. రిజర్వ్ గార్డ్ ఆధ్వర్యంలోని భద్రతా దళాల బృందం దంతెవాడ జిల్లాలో బీజాపూర్ సరిహద్దు గ్రామాలైన నెల్గోడ, అకేలి,

-మిగతా 2 లో

# హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు

(మొదటి తరువాయి)

ఉదయం బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సీఈఓ సలీం రాంజీ, ఐటీ- డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జిసిసి-వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రకటించింది. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో తమ జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపింది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. వాన్‌గార్డ్ ప్రపంచంలో పేరొందిన పెట్టుబడి సంస్థ. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను ఈ కంపెనీ నిర్వహిస్తుంది ప్రపంచ వ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు తమ సేవలు అందిస్తుంది. హైదరాబాద్‌లో వాన్ గార్డ్ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్నోవేషన్ హబ్‌గా పనిచేయనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ఎ÷-లాన్ చేస్తోంది. హైదరాబాద్ లో వాన్ గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి జీసీసీ గమ్య స్థానంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు. మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుందని అన్నారు. ప్రభుత్వం తరపున తగినంత సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణముందని కంపెనీ సీఈవో సలీం రాంజీ అభిప్రాయపడ్డారు. వీటికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో హైదరాబాద్ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నామన్నారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ - టె-క్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లను అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకం గడువు పొడిగింపు

(మొదటి తరువాయి)

చేయాలని ఆయన ఆదేశించారు. సోమవారం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశానిర్దేశంచేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తుందని డిప్యూటీ- సీఎం తెలియజేశారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు.



దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని మండలపరిషత్, పురపాలక కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని, అభ్యర్థులు అక్కడికక్కడే దరఖాస్తు చేసుకునే విధంగా ఏర్పాట్లు- చేయాలని జిల్లాల కలెక్టర్లను భట్టి ఆదేశించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

ఐటి,పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎంపి-కై-న లబ్ధిదారులకు పరిశ్రమల శాఖ అవగాహన కల్పిస్తుందని తెలిపారు. ఈ పథకం విజయవంతం కావడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రతి మండల కార్యాలయంలోనూ, పురపాలక కార్యాలయంలోనూ దరఖాస్తులను అందుబాటు-లో ఉంచాలని అన్నారు. ఈ దరఖాస్తుల పరిశీలనకు మండలస్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయి బ్యాంకర్లతో త్వరలో సమావేశం నిర్వహించి పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ స్పెషల్ సిఎస్ రామకృష్ణారావు, ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ, ఎస్ సి డెవలప్ మెంట్ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా..?

(మొదటి తరువాయి)

దృశ్యాలు చూసి తెలంగాణ సమాజంలో బాధపడని వ్యక్తి లేడన్నారు. విద్యార్థులను మానవత్వం లేకుండా లాక్కెళ్లడం దారుణమన్నారు. హెచ్‌సీయూలో ఒక భయానక వాతావరణాన్ని సృష్టించారన్నారు. అమ్మాయిలను ఈడ్చుకెళ్తున్న వీడియోలు చూస్తే బాధేస్తోందన్నారు. ఆ వీడియోలను చూసి ప్రతీఒక్కరూ చలించిపోయారన్నారు. యూనివర్సిటీలోని 400 ఎకరాలు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా అంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూములకు అమ్మకపోతే తెలంగాణ రాష్ట్రాన్ని పాలించే స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదని విమర్శించారు. ఈనెల గడవాలంటే హెచ్‌సీయూ భూములను అమ్మాలనే ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. రాబోయే తరాలకు గజం జాగ కూడా ఉంచే పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని భూములను అమ్మేస్తారని వ్యాఖ్యలు చేశారు. భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలించడం ఏంటి.. కేఏపాల్‌కు రాష్ట్రం ఇచ్చినా భూములమ్మి పాలిస్తారని అన్నారు. భూములమ్మి రాష్ట్రాన్ని పాలించే ప్రభుత్వం ప్రజలకు అవసరం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఈ రాష్ట్రానికి తలమానికమని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హెచ్‌సీయూ భూములు అమ్మి అప్పులు కట్టాలని నీచమైన ఆలోచన రేవంత్ ప్రభుత్వం చేస్తోందని మండిపడ్డారు. స్మశాన వాటికలకు, పార్కులకు జాగా లేకుండా పోతున్న రోజులివని.. కానీ రేవంత్ రెడ్డి ఎందుకు ఇలాంటి దుర్మార్గ నిర్ణయాలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. తిరోగమన నిర్ణయాలే తప్ప పురోగతి చర్యలు ఒక్కటి లేవన్నారు. హెచ్‌సీయూ విద్యార్థుల మీద పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఏబీవీపీ కార్యకర్తలను అరెస్ట్ చేయడమే కాకుండా పోలీస్‌స్టేషన్‌లో వారిని చితకబాదారన్నారు. బీఆర్ఎస్ పార్టీ కంటే కాంగ్రెస్ పార్టీ అరాచకం అధికమన్నారు. వెంటనే హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు. హెచ్‌సీయూ భూములను అమ్ముతుంటే విద్యా కమిషన్ చైర్మన్‌లు, మెంబర్‌లు ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. వీరంతా కూడా హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని సమర్థిస్తున్నట్లే అని అన్నారు. భూములను ఎలా అమ్ముకుంటారని ప్రశ్నిస్తే ఇంతకు తెగిస్తారా అంటూ మండిపడ్డారు. దొంగల్లా రాత్రి పూట జేసీబీలతో చదును చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ అధికారంతో హెచ్‌సీయూకు వెళు_న్నారని ప్రశ్నించారు. యూనివర్సిటీ భూములను అమ్మొద్దంటే విద్యార్థులను అడ్డుకుని అరెస్ట్ చేయడం దారుణమన్నారు. విద్యార్థుల ఆందోళనలకు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. వెంటనే ప్రభుత్వం భూముల వేలం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని.. లేదంటే ప్రత్యక్ష చర్య లతో రంగంలోకి దిగుతామని రాష్ట్ర ప్రభుత్వానికి ఈటల రాజేందర్ హెచ్చరిక జారీ చేశారు.

# దైవదర్శనానికి వచ్చిన మహిళపై దారుణం

(మొదటి తరువాయి)

విషయాన్ని గమనించిన సదరు వ్యక్తులు... ఆమె వెంటే వెళ్లారు. ఆపై మహిళతో పాటు వచ్చిన బంధువుపై దాడి చేసి.. మహిళను పక్కనే ఉన్న చెట్ల పొదల్లోకి తీసుకెళ్లారు. ఆమెపై ఎనిమిది మంది యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. మహిళ ఎంత ప్రతిఘటించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అత్యాచారం అనంతరం ఆ కామాంధులు అక్కడి నుంచి పరారయ్యారు. జరిగిన ఘటనపై బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు ఆరుగురు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు యువకులు పరారీలో ఉన్నారు. వారి కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. దీనిపై పోలీసులు స్పందిస్తూ



విచారణ కొనసాగుతోందని.. వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. అలాగే బాధితురాలిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మహిళపై అత్యాచార ఘటన గ్రామంలో సంచలనంగా మారింది.

# స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలవాల్సిందే

(మొదటి తరువాయి)

బేరర్స్ మీటింగ్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ సహా ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థలు బలపడాలంటే బీజేపీ గెలవాలనే నినాదంతో బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతుందని తెలిపారు కిషన్ రెడ్డి. కేంద్రం ఇచ్చే నిధులు తప్ప గ్రామ పంచాయితీలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఏమాత్రం చేయలేకపోయాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి నెరవేర్చలేదని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా

ఇచ్చిన హామీలను నెరవేర్చలేక చేతులెత్తేసిందని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ రాకుండా ఈ రెండు పార్టీలపై పోరాటం చేయాలని ఆయన బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీజేపీ బలపడాలని, రాష్ట్ర సమస్యలపై పోరాడాలని, అధికారంలోకి రావాలని ప్రజలు చూస్తున్నారు అని కిషన్ రెడ్డి అన్నారు.

# ప్రజారోగ్యానికి 64 వేల కోట్లు ఖర్చు

(మొదటి తరువాయి)

25 కోట్ల మందిని దారిద్ర్యరేఖ నుంచి బయటకు తీసుకొచ్చింది. 20 కోట్ల మందికి ఆశ్రయం కల్పించడానికి నాలుగు కోట్ల ఇళ్లను నిర్మించాం. 81 కోట్ల మందికి నెలకు ఐదు కిలలో ఉచిత రేషన్‌ను కేంద్ర ప్రభుత్వం అందించిందని ఆయన అన్నారు. 2014 వరకు 12 కోట్ల కుటుంబాలకు టాయిలెట్ సౌకర్యాలు లేవు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి టాయిలెట్లు- అందించిన రాష్ట్రంగా హర్యానా నిలిచింది. దానికి హర్యానా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. మోడీ ప్రభుత్వం మౌలిక సదుపాయాల రంగంలో విశేష కృషి చేసింది. ప్రజారోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ కేంద్రాల కోసం రూ. 64 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. గత పది సంవత్సరాల్లో 700కిపైగా ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లు, 382 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు, 602 క్రిటికల్ కేర్ బాక్స్‌లు స్థాపించాము. నేడు దేశంలో 23 ఎయిమ్స్ ఆసుపత్రులు ఉన్నాయి. గతంలో వైద్య విద్యార్థులకు కేవలం 51 సీట్లు మాత్రమే ఉండేవి. నేడు వాటి సంఖ్యను 1,15,000కి పెంచాము. రాబోయే ఐదు సంవత్సరాల్లో మరో 85 వేల సీట్లను పెంచనున్నామని ఆయన పేర్కొన్నారు. గతంలో హర్యానాలో కులతత్వం కారణంగా ఉద్యోగాలలో అవినీతి పెరిగిపోయి రాష్ట్ర పరువుపోయింది. కానీ బిజెపి ప్రభుత్వ హయాంలో 80 వేల ఉద్యోగాలు ఇచ్చి ప్రజాస్వామ్యంలో కులం ఆధారంగా రాజకీయాలు జరగవని నిరూపించింది అని అమిత్‌షా అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి హయాంలో రాష్ట్ర బడ్జెట్ 37 వేల కోట్లు ఉండేది. అదే ఇప్పుడు నయాబ్ సింగ్ సైనీ నేతృత్వంలోని హర్యానాకు కేటాయించిన బడ్జెట్ రెండు లక్షల కోట్లకు పెరిగింది అని అమిత్‌షా హైలెట్ చేశారు.

# 2న ఢిల్లీలో బీసీ సంఘాల ధర్నా

(మొదటి తరువాయి)

ఠాకూర్, వాకిటి శ్రీహరి, ఈర్లపల్లి శంకరయ్యలు పాల్గొని సంఘీభావం తెలియజేయనున్నారు. అన్ని రాజకీయ పార్టీల నేతలు, ప్రతిపక్ష పార్టీల ఎంపీలు కూడా ఇందులో పాల్గొననున్నారు.తెలంగాణ శాసనసభలో ఇటీవల బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే చట్టాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని ఏప్రిల్ 2,3 తేదీల్లో కేంద్ర ప్రభుత్వ పెద్దలను, వివిధ పార్టీల నాయకులను కలిసి తెలంగాణ చేసిన కుల సర్వే వివరాలను వివరిస్తారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చేసిన చట్టానికి మద్దతు ఇవ్వాలని కోరనున్నారు. ఏప్రిల్ 2,3 తేదీల్లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సహకారంతో వివిధ పార్టీ నేతలను కలిసి బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు కోరనున్నట్లు- తెలంగాణ కాంగ్రెస్ బృందం ప్రకటించింది. బీసీ సంక్షేమ సంఘాలతో కలిసి మహాధర్నా చేపట్టి, పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని స్పష్టం చేసింది.

# ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం

(మొదటి తరువాయి)

లోడింగ్ ప్రక్రియ పూర్తి చేసుకుని ఫిలిప్పీన్స్‌కు వెళ్తున్న షిప్‌ను తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి జెండా ఊపి

ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఫిలిప్పీన్స్ కి 8 లక్షల టన్నులు బియ్యం ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నాం.. అందులో భాగంగా తొలివిడతగా 12500 టన్నుల బియ్యం పంపిస్తున్నాం అని వెల్లడించారు.. ఇతర దేశాలతో కూడా సంప్రదింపులు జరుగుతున్నాయి.. తెలంగాణలో 280 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి జరుగుతోందన్నారు.. మా రాష్ట్ర రేషన్ అవసరాలు తీరిన తర్వాత మిగిలిన వాటిని ఎగుమతి చేస్తున్నామని పేర్కొన్నారు.. గత ప్రభుత్వాలు ఇటు-వంటి ప్రయత్నాలు చేయలేదు.. స్వయంగా నేను వెళ్లి రైస్ ఎగుమతులు పై చర్చిస్తానని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు

# ఛత్తీస్‌గఢ్ లో మరోమారు కాల్పులు

(మొదటి తరువాయి) ..

బెల్నార్‌లోని భైరామ్‌గఢ్ పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. మావోయిస్టులకు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో రేణుక అలియాస్ బాను అనే మహిళా మావోయిస్టు మృతి చెందారు. ఆమె రూ.25 లక్షల రివార్డు ఉన్న దండకారణ్య స్పెషల్ కమిటీకి చెందిన వారిగా భద్రతా దళాలు గుర్తించాయి. ఘటనాస్థలి నుంచి మహిళా మావోయిస్టు మృతదేహంతోపాటు ఇన్సాస్ రైఫిల్, మందు గుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం అక్కడ ఆపరేషన్ కొనసాగుతోంది. దంతేవాడ, బీజాపూర్ జిల్లాల సరిహద్దులోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది యాంటీ-నక్సలైట్ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మహిళా మావోయిస్టు మృతి చెందింది. మృతి చెందిన మావోయిస్టు వరంగల్‌కు చెందిన రేణుక అలియాస్ చైతి అలియాస్ సరస్వతిగా గుర్తించారు. ఈమె మావోయిస్టు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలని.. దండకారణ్య స్పెషల్ జోన్‌లో కమిటీ సభ్యురాలిగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఆమె తలపై రూ.25లక్షలు ఉన్నట్లు- వెల్లడించారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో భారీగా తుపాకులు, పేలుడు పదార్థాలు, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆమె ప్రముఖ నక్సలైట్ శాఖమూరి అప్పారవు భార్య రేణుకగా గుర్తించారు.

## తెలుగు పంచాంగం 1/4/2025,మంగళవారం



సూర్యోదయం & సూర్యాస్తమయం:
సూర్యోదయం: ఉదయం 6:14
సూర్యాస్తమయం: సాయంత్రం 6:25
తిథి:
శుక్ల పక్ష చతుర్థి: ఏప్రిల్ 1 ఉదయం 5:42 నుండి ఏప్రిల్ 2 రాత్రి 2:32 వరకు
నక్షత్రం:
భరణి: మార్చి 31 మధ్యాహ్నం 1:45 నుండి ఏప్రిల్ 1 ఉదయం 11:06 వరకు
కృత్తిక: ఏప్రిల్ 1 ఉదయం 11:06 నుండి ఏప్రిల్ 2 ఉదయం 8:49 వరకు
అశుభ సమయాలు (దోష కాలాలు):
రాహుకాలం: మధ్యాహ్నం 3:23 నుండి సాయంత్రం 4:54 వరకు
యమగండం: ఉదయం 9:17 నుండి 10:48 వరకు
దుర్ముహూర్తం: ఉదయం 8:40 నుండి 9:29 వరకు, రాత్రి 11:08 నుండి 11:55 వరకు
వర్జ్యం: రాత్రి 9:58 నుండి 11:25 వరకు
శుభ సమయాలు (శుభ ముహూర్తాలు):
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:55 నుండి 12:44 వరకు
అమృతకాలం: ఉదయం 6:50 నుండి 8:15 వరకు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:37 నుండి 5:25 వరకు

# విగ్రహ ప్రతిష్ఠాపనకు నిరంజన్ రెడ్డి ని ఆహ్వానించిన చెన్నారం గ్రామస్తులు



**వనపర్తి,మార్చి 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ఏదుల మండలం చెన్నారం గ్రామంలో తేదీ 11,12,13,14 ఏప్రిల్ 2025 యాదవ్ లచే నిర్వహిస్తున్న శ్రీ చౌడేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి హాజరవాలని వనపర్తి లోని మాజీ మంత్రి శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డినిఆయన నివాసంలోమర్యాదపూర్వకంగా కలిసి చౌడేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్ఠాపన ఆహ్వానం పత్రిక ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నారం మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, మాజీ యంపిటిసి రాజురెడ్డి, శ్రీ చౌడేశ్వరి మహోత్సవ యాదవ నిర్వహన కమిటీ నాయకులు గంగనమోని చిన్న రాములు, బతుల ఆశన్న,పూడురు బాలయ్య,పూడురు బాల్ చిన్నయ్య,పూడురు మహేష్, బత్తుల మల్లయ్య, బత్తుల మద్దిలేటి బత్తుల సంజీవ్,అప్పల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడు మృతి



**ఇబ్రహీంపట్నం,మార్చి 31 నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో కలుగీత కార్మికుడు పాశం బుచ్చయ్య గౌడ్( 65) తాటి చెట్టు పై నుండి జారిపడి తీవ్రకురాలతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరు మున్నూరుగా వినిపిస్తున్న. బిక్షపతి గౌడ్ పొట్టకూటి కోసం వెళితే ప్రాణం పోయేది అని కుటుంబ సభ్యులు బంధువులు వాపోయారు. గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు .

# ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు



**యాచారం,మార్చి 31 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యాచారం మండల పరిధిలోని సోమవారం ఈద్-ఉల్-ఫితర్‌ను సాంప్రదాయ ఉత్సాహంతో జరుపుకున్నారు. మసీదులు, ఈద్గాలలో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ పండగను పురస్కరించుకొని ముస్లిం మైనారిటీలు సోమవారం ఈద్గా వద్ద భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పండుగ యొక్క ప్రాముఖ్యతను మత గురువులు బోధించారు. మేడిపల్లి గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులను కలిసిన సిపిఎం పార్టీ యాచారం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జర్నలిస్ట్ కేపీ ఇంట్లో ఘనంగా రంజాన్ వేడుకలు





## -హాజరైన జర్నలిస్టులు, మిత్ర బృందం

**షాద్ నగర్,మార్చి 31 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కేపీ) ఇంట్లో జరిగిన రంజాన్ వేడుకలకు జర్నలిస్టులు పలువురు హాజరయ్యారు. అదేవిధంగా పలువు నాయకులు అనిత బృందం సభ్యులు హాజరై రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఎల్ మోహన్ రెడ్డి, సిహెచ్ భూపాల్, రంగనాథ్, మెయిన్ స్క్రీన్ మీడియా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, రాఘవేందర్ గౌడ్, సరపు రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు భానుచందర్ గౌడ్, మారం చంద్రశేఖర్, టీవీ9 శివకుమార్, వి6 రాజేష్, బాల రాజేష్, మస్చందర్, ఆంజనేయులు గౌడ్, ప్రింట్ మీడియా జర్నలిస్టులు రాజశేఖర్ గౌడ్, దిశ రమేష్, శ్రీనయ్య, దర్శనం శంకర్, ధర్మపాల్, సురేందర్, సిటీ కేబుల్ రాకేష్, సాయి కుమార్, బైరమోని మహేష్, సురేష్, జగన్, అశోక్ అదేవిధంగా కొత్తూరు మండల రిపోర్టర్లు మధుసూదన్ గౌడ్, విష్ణు తదితరులు హాజరై రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ ఈద్ సందర్భంగా పలువురు మిద్ద బృందం సభ్యులు స్నేహపూర్వకంగా కలుసుకున్నారు. మాజీ జెడ్పిటిసి పి వెంకట్రాంరెడ్డి, తెలంగాణ రాష్ట్ర సంక్షేమ సంఘం కన్వీనర్ పినపాక ప్రభాకర్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పటోళ్ల వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ నేత యాదవా చారి, మధురపురం మాజీ జెడ్పిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి, పాటిగడ్డ రాజశేఖర్ రెడ్డి, బ్రిలియంట్ పాఠశాల అధినేత ప్రభాకర్ రెడ్డి, యువ నాయకులు గోటిక గోపాల్ రెడ్డి, జంగారీ రవి, జంగారి నరసింహ, మధు, టీఎన్జీవోస్ నేత మధురాపురం వెంకట్ రెడ్డి, తాలూక ప్రచార కార్యదర్శి శ్రీహరి, రైతు కాలనీ సంక్షేమ సంఘం నాయకులు శుక్రవర్ధన్ రెడ్డి మల్లేష్ గౌడ్, ప్రదీప్, మామిడిపల్లి మాజీ ఎంపిటిసి మాధవి రవీందర్, జక్కు మాధవరెడ్డి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# మాజీ మంత్రికి సీతారాముల కళ్యాణ మహోత్సవ ఆహ్వానం



**వనపర్తి,మార్చ్31(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
మాజీ కౌన్సిలర్ కంచె.రవి సోమవారంమాజీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డినీకలుసుకుని శ్రీరామనవమి సందర్భంగా 06.04.2025రోజు తిరుమల కాలని(6వార్డ్)నందు సీతారాముల కల్యాణం కోసం రావాలని ఆహ్వానించారు ఈ కార్యక్రమంలోరమేష్,మహేష్ ,గోకం బాలరాజు,శివ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర ఉపాసదీక్షల దినం రంజాన్ పండుగ

**వనపర్తి,మార్చి 31( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
మాజీ మంత్రి స్వగృహంలో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిపవిత్ర రంజాన్ పండుగ సందర్భంగామాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో ముస్లిం మతపెద్దలను సోదరులను కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్, ఉగాది పండుగలు ఒకేరోజు రావడం శుభసూచకం అని ఇది మతసామరస్యానికి ప్రతీకంగా నిలుస్తుందని అన్నారుకె.సి.ఆర్ హయాములో ముస్లిం సోదరులకు



ప్రత్యేక పథకాలు రంజాన్ తోఫా,షాది ముబారక్,మైనార్టీ సంక్షేమ పథకాలు చేసిన ఘనత కె.సి.ఆర్ ప్రభుత్వానిది అని అన్నారు.మైనార్టీ సంక్షేమ కోసం కృషి చేస్తానని మాజీ మంత్రి అన్నారు.మాజీ మంత్రి వెంట పాటు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ పి.రమేష్ గౌడ్, బండారు.కృష్ణ,ఉంగ్లం. తిరుమల్,కంచే రవి,ప్రేమ్ నాథ్ రెడ్డి, నీలం స్వామి ఎండి జోహార్ హుస్సేన్ , ఇమ్రాన్ బిన్ అలీ, సునీల్ వాల్మీకి, భాషా, గులాం ఖాదర్ ఖాన్, ఏకే పాషా ,స్టార్ రహీం యుగంధర్ రెడ్డి, గాలిగల్ల క్రాంతి , బంగాలే రఘు, గాడుదుల మోహన్ , ఉల్లెం సంతోష్, తోట శ్రీను,ఖాదర్, సాదిక్, ఖలీల్ , యూసుఫ్ , జావిద్ ,సర్ నవాజ్ సూర్యవంశం గిరి, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలికి నివాళులు అర్పించినమాజీ మంత్రివర్యులు



**వనపర్తి మార్చి 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి పట్టణం,23వ,వార్డు వల్లభ్ నగర్ కి చెందిన కీ?శే? వి.ఎస్ కళావతి మరణించడం జరిగింది, ఇట్టి విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి నివాళు లు అర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి వెంట గట్టు యాదవ్ రమేష్ గౌడ్, వాకిటి శ్రీధర్ తిరుమల్, కంచరవి బండారు కృష్ణ, ప్రేమ్ నాథ్ రెడ్డి ,పరంజ్యోతి, ఎండి జోహాబ్ హుస్సేన్, యుగంధర్ రెడ్డి, సూర్యవంశం గిరి , సునీల్ వాల్మీకి , చిట్యాల రాము , గాలిగల్ల క్రాంతి,బంగాలే రఘు, గాడుదుల మోహన్,ఉల్లెం సంతోష్,తోట శ్రీను తదతరులు ఉన్నారు

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి,బాలాజీ సింగ్



**వెల్దండ, మార్చి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి రషీద్ ఇంట్లో ప్రత్యేక విందు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ వేడుకలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్ పాల్గొని, రషీద్ కుటుంబ సభ్యులకు మరియు మైనార్టీ నాయకులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రషీద్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్న నాయకులు, పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచారు. ఈ కార్యక్రమంలో వెల్దండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, వెల్దండ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకట గౌడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవ్ కుమార్, తాలూకా కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత రెడ్డి, మాజీ కోఆప్షన్ మెంబర్ హమీద్, సిమ్ముల తిరుపతిరెడ్డి, రేవల్లి రాజు, దాసరి మహేష్, మారేపల్లి శీను, మట్ట భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్



**మార్చ్ 31శేరి లింగంపల్లి (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పర్వదినం సందర్భంగా హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టి నేడు పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులందరికీ వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబు రెడ్డి ,పవన్,శ్రీనివాస్ యాదవ్,సలీమ్, దేవేందర్ దాస్, నవీన్,రాజ్ దీప్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి




**మాడుగుల, మార్చి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రంజాన్ పర్వదిన వేడుకలు ఘనంగా మాడుగుల మండలంలో ఐక్యతకు నిలువెత్తు నిదర్శనం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ బాబా తన నివాసం, పాత బ్రాహ్మణపల్లి గ్రామంలో రంజాన్ పర్వదినం సందర్భంలో ఆత్మీయ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ మరియు టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. విందు కార్యక్రమంలో పాల్గొన్న సుంకిరెడ్డి, మహమ్మద్ బాబా ఆతిథ్యాన్ని స్వీకరించి, ఆయన కుటుంబ సభ్యులకు రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా, నియోజకవర్గంలోని ముస్లిం సోదర సోదరీమణులందరికీ పవిత్ర రంజాన్ పర్వదినం శు



భాకాంక్షలు తెలియజేశారు. సుంకిరెడ్డి మాట్లాడుతూ: "రంజాన్ పండుగ స్నేహశీలతను, సామరస్యాన్ని పెంపొందించే విశిష్టమైన సందర్భం. ప్రతి పండుగ సమాజంలో ఐక్యతకు చిహ్నంగా నిలవాలి" అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల



యువజన కాంగ్రెస్ నాయకులు, స్థానిక నాయకులు, అలాగే ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. పండుగ వేడుకలో వ్యక్తమైన ఉత్సాహం, స్నేహ భావంతో ఈద్ వేడుకలు మరింత అందమైన వాతావరణంలో కొనసాగాయి.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

మమ్మల్ని సంప్రదించడానికి:

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# చలివేంద్రం ప్రారంభించిన పెద్ది శ్రీనివాస్ గుప్త



**ఎల్బీనగర్,మార్చి 30 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**

హరిపురి కాలనీ సంక్షేమ సంఘం , అధ్యక్షులు పెద్ది శ్రీనివాస్ గుప్త , మరియు కార్యవర్గము ఆధ్వర్యంలో విశ్వా వసు నామ సంవత్సర పంచాంగ శ్రవణం కార్యక్రమము మరియు పార్కు ఆవరణలో చలివేంద్రము ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాపాల ఈదా వద్ద ఘనంగా రంజాన్ వేడుకలు



**మంచాల, మార్చి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా జాపాల ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా, ప్రార్థన అనంతరం వారి ఆత్మీయతను పంచుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ వేడుకలో గ్రామ మాజీ సర్పంచ్ నవిద్, రహూప్, ఆదిల్, అప్రోజ్, ఇబ్రహీం, అశ్వత్, రజాక్ అలీ, మిథున్ తదితరులు పాల్గొన్నారు. ఈ విశేష సందర్భంగా, జాపాల మోల్సాబ్, మాబుల్ వంటి ముస్లిం సోదరులు తమ కుటుంబాలతో కలిసి సమిష్టి ఆనందాన్ని వ్యక్తం చేశారు. వి ఆర్ వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ వేణుగోపాల్ రావు, వి ఆర్ వన్ ఫౌండేషన్ ఆర్గనైజర్ అశ్వల బాల్రాజ్ రంజాన్ సందేశాన్ని పంచుకుంటూ, ఐక్యతకు కొత్త గమ్యాన్ని చేర్చారు.

# ఘనంగా పంచాంగ శ్రవణం



**యాచారం,మార్చి 30 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**

శ్రీవిశ్వవసు నామ సంవత్సరం ప్రజల జీవితాల్లో నూతన కాంతి వెలుగులు నింపాలని మేడిపల్లి హనుమాన్ దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ ప్రొద్దుటూరీ రవీందర్ గుప్త , మరియు నక్కర్త హనుమాన్ దేవాలయం కమిటీ చైర్మన్ కలకొండ బీరప్ప అభిలాషించారు. ఉగాది పర్వదినం పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం హనుమాన్ దేవాలయం లో పురోహితులు ప్రవీణ్ కుమార్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణం వేద పండితులు ప్రవీణ్ కుమార్ శర్మ రాశి ఫలాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వమానవ సమానత్వానికి ప్రతీకగా రంజాన్ పండుగ



**కొండమల్లేపల్లి, మార్చి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

నెలరోజుల భక్తిశ్రద్ధలతో కఠోర ఉపవాస దీక్షల అనంతరం, కొండమల్లేపల్లి మండల గుమ్మడవల్లి గ్రామంలో ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు భక్తిపూర్వకంగా ముగిశాయి. ఈ సందర్భంగా జరిగిన నమాజ్ ప్రార్థనలు గ్రామంలో శాంతి, సామరస్యాన్ని ప్రతిబింబించాయి. గుమ్మడవల్లి పోస్ట్ మాస్టర్ షేక్ జహంగీర్ మాట్లాడుతూ, "రంజాన్ ఉపవాస దీక్షలు మన జీవితాల్లో క్రమశిక్షణ, దాతృత్వం, ఐక్యతను బలపరుస్తాయి. పవిత్ర ఖురాన్ బోధించిన సూత్రాలు మానవ మౌలిక విలువలను ముందుకు తీసుకెళ్తాయి. పేదల ఆకలి తీర్చడానికి దానధర్మాలు చేయడం, కుటుంబ సమేతంగా ప్రేమ, శాంతితో పండుగను జరుపుకోవడం అందరూ పాటించాలి" అని అన్నారు. తెలంగాణకు ప్రత్యేకమైన గంగా-జమున తహజీబ్ వైఖరిని ఉటంకిస్తూ, ఆయన అన్నారు: "తెలంగాణ సంస్కృతి అన్ని మతాల ప్రజలను కలిసిమెలిసి జీవించగలిగే నైతిక విలువలతో సంపూర్ణమైనది." ఈ కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగడానికి సహకరించిన పోలీస్ సిబ్బందికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పండుగ వేడుకలకు గుమ్మడవల్లి గ్రామ పెద్దలు, మత పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సదర్ మస్కుర్ లాల్ మహమ్మద్, మౌజాం మహబూబ్ సాబ్, జానీ మియా, మోహినూద్దీన్, సులేమాన్, అబ్దుల్, నజీర్, హస్సేన్, హుస్సేన్, అలావుద్దీన్, తయ్యాబ్, షబ్బీర్, యూసఫ్, మహబూబ్, అక్బర్, పాషా భాయ్, రసూల్, వలి, జహంగీర్ తదితరులు ఈద్ వేడుకలకు మకుటం పెట్టారు.

# శివ కుమార్ సేవలను అభినందించిన మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్



**కల్వకుర్తి, మార్చి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ అందిస్తున్న అనేక సేవా కార్యక్రమాలకు భారత ప్రభుత్వం ప్రకటించిన నేషనల్ యూత్ అవార్డును పురస్కరించుకుని, మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమం సోమవారం న్యూ ఢిల్లీ లోని రాష్ట్రపతి అధికార గృహంలో జరిగింది. మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్, శివ కుమార్ సేవలను ప్రశంసిస్తూ, పుష్పగుచ్ఛం, తిరుమల తిరుపతి స్వామి వారి విగ్రహం, ప్రసాదాలను అందజేశారు. అనంతరం, శివ కుమార్ చేపట్టిన సేవా కార్యక్రమాలపై 30 నిమిషాలకు పైగా చర్చించారు. రైతుల కోసం శివ అగ్రి క్లినిక్ ద్వారా అందిస్తున్న సేవలు, నిరుపేదలకు మిగులు ఆహార పంపిణీ, అవయవదానం వంటి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా, దేశంలో ఒకటే దేశం, ఒకటే ఎన్నికల అంశంపై చర్చించడంతో పాటు, రానున్న రోజుల్లో యువత రాజకీయాల్లో, దేశ సేవలో ఎలా కీలక పాత్ర పోషించగలదో గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నేషనల్ యూత్ అవార్డు గ్రహీత బిసతి భరత్, విశాలాక్షి ఫౌండేషన్ నీలయ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం శివ కుమార్ సేవా కార్యక్రమాలకు మరింత గుర్తింపును తీసుకువచ్చింది.

# ఆదర్శంగా విఆర్ వన్ ఫౌండేషన్ సేవలు




**మంచాల, మార్చి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

మంచాల మండలంలోని లోయపల్లి గ్రామం మరియు సలిగుట్ట ప్రాంతాల్లో విఆర్ వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సంక్షేమ సేవలు పండుగ వాతావరణంలో ప్రత్యేకతను సంతరించుకున్నాయి. నిన్న రాత్రి, మార్చి 30 ఆదివారం, సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో, లింగంపల్లి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి గుడి వద్ద గ్రామాల సమిష్టి భాగస్వామ్యంతో డప్పుల పంపిణీ జరిగింది. పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా 100 డప్పులను లోయపల్లి గ్రామస్తులకు పంపిణీ చేయగా, తిప్పాయిగూడ, తాళ్లపల్లి, లింగంపల్లి, చిత్తాపూర్ గ్రామస్తుల కోసం మరో 200 డప్పులు పంపిణీ జరిగింది. విఆర్ వన్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు జనగె వెంకటేష్, వేణుగోపాలరావు, జేఏసీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షుడు కంబాలపల్లి భాస్కర్ మరియు విఆర్ వన్ ఆర్గనైజర్ అశ్వాల బాలరాజ్ సహకారంతో ఈ సేవా కార్యక్రమం మరింత మెరుగైన రూపాన్ని సంతరించుకుంది. సామాజిక సేవల పట్ల గ్రామస్థుల స్పందన ఎంతో సానుకూలంగా ఉండడంతో పాటు, వారి అనుబంధం ఈ కార్యక్రమానికి కొత్త కలసివచ్చే భావనను అందించింది. నరేందర్, జోగు శంకరయ్య, జోగు వినోద్, దుబ్బాక సూర్యం, ఏర్పుల శీను, ఏర్పులగిరి వంటి గ్రామ పెద్దలు మరియు యువకులు తమ మద్దతు ద్వారా కార్యక్రమం విజయవంతంగా జరగడానికి కీలకంగా పని చేశారు.

## హరీష్ రావు సభా స్థలిని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ జెడ్పీటీసి దశరథ్ నాయక్



**కడ్తాల్,మార్చి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఏప్రిల్ 2న కడ్తాల్ మండలానికి మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు రానున్న సందర్భంలో సోమవారం సరికొండ గ్రామపంచాయతీ పరిధిలోని బోయిన్ గుట్ట తండాలో సభా స్థలాన్ని మండల నాయకులతో కలిసి జైపాల్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరీష్ రావు రాకను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నియోజకవర్గం నుండి ప్రతి కార్యకర్త ముందుకు వచ్చి సభను విజయవంతం చేయాలని నాయకులకు సూచించారు. రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కంబల పరమేష్, పి ఎస్ ఎస్ చైర్మన్ వెంకటేష్ గుప్తా, మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచులు నరసింహ గౌడ్, యాదయ్య, రవీందర్ రెడ్డి, హరిచంద్ నాయక్ ,భాగ్యమ్మ జంగయ్య, మాజీ ఎంపిటిసిలు లచ్చి రామ్ నాయక్, ప్రియా రమేష్ , రైతు కోఆర్డినేటర్ వీరయ్య, నాయకులు రామకృష్ణ, జంగయ్య, శ్రీను, అంజి,, సోమ్లా, బాబూజీ, రాజేష్ వినోద్, గోపాల్, వెంకటయ్య, రాజు, పర్వతాలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## శ్రీ సీతారాముల కల్యాణం పత్రిక ఆవిష్కరించిన చేసిన ఎనుముల కృష్ణారెడ్డి



**కల్వకుర్తి, మార్చి 32(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగ్రామం అయినటువంటి వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో తేదీ:06-04-2025 తేదీన శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణోత్సవ పత్రికను ఎనుముల కృష్ణారెడ్డి ఆవిష్కరించారు .ముఖ్యమంత్రి సోదరుడు అయిన ఎనుముల కృష్ణారెడ్డి గ్రామస్తులతో,కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లాలు యాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలను పాటించాలి
## సిఐ కృష్ణంరాజు



**యాచారం,మార్చి 31 ( నీలగిరి ఎక్స్ ప్రెస్**
హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని యాచారం మండలం కుర్మిద్ద గ్రామములో హైద్రాబాద్ గ్రీన్ ఫార్మ పోలీస్ స్టేషన్ ఔట్ పోస్టు వద్ద సిఐ కృష్ణంరాజు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు . ఈ




సందర్భంగా సిఐ కృష్ణంరాజు మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల దృశ్యం వాహనదారులు ... కారు సీట్ బెల్ట్, బైక్ పై ప్రయాణం సమయంలో హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ ఆర్సి , ఇన్సూరెన్స్ , పొల్యూషన్, ధ్రువపత్రాలు వెంట ఉంచుకోవాలి సూచించారు. రోడ్డు నియమాలను పాటించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో హైద్రాబాద్ గ్రీన్ ఫార్మ పోలీస్ స్టేషన్ ఎస్ఐ తేజంరెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం
## -ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి

**పెద్దమందడి 31. ( నీలగిరి ఎక్స్ ప్రెస్**
వనపర్తి జిల్లా, పెద్దమందడి మండలం, అల్వాల గ్రామ హరిజన వాడలో, ఆదివారం వ్యక్తి దోబ్బల.హరిజన కురుమూర్తి (48) అనారోగ్య కారణంగా ఆకాల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అల్వాల గ్రామ కాంగ్రెస్ నాయకుడు మాజీ ఉప సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి కి, సమాచారం ఇవ్వగా తక్షణమే స్పందించి ఫోన్ లో ఎమ్మెల్యే టి.మేఘరెడ్డి అభయహస్తం ద్వారా మృతుడి కుటుంబానికి 5 వేల ఆర్థిక సాయన్ని, సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా అందింపచేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ కొడుకు బోందల కురుమూర్తి యాదవ్, ఆదిత్య రెడ్డి, మైభు, చెన్నయ్య, సాయన్న, మన్నెం, కొందన్న, బాలయ్య, హరిజన కురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## పూలే - అంబేద్కర్ 5వ జాతర కరపత్రాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**మహబూబ్నగర్,మార్చ్ 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ఏప్రిల్ 27 న మహబూబ్ నగర్ పట్టణం లోని ఎం,బి,సి మైదానంలో నిర్వహించనున్న పూలే - అంబేద్కర్ 5వజాతర కర పత్రాలు ను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. మహబూబ్ నగర్ పట్టణం లోని అంబేద్కర్ కళాభవన్ లో పూలే - అంబేద్కర్ జాతర కర పత్రాలు ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పూలే- అంబేద్కర్ జాతర పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పూలే - అంబేద్కర్ 5వజాతర ను విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. జాతర కార్యక్రమానికి ప్రాముఖ్య సినీ రచయిత నిర్మాత హీరో సామాజిక ఉద్యమ నేత ఆర్ నారాయణ మూర్తి, ప్రొఫెసర్ కాసిం ఏపూరి సోమన్న, గిద్దె రాంనర్సయ్య మరి ఎందరో ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు బోయపల్లి నర్సింహులు, వేంకట స్వామి, సామెల్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సిరసనోళ్ళ బాలరాజు,గువ్వ లక్ష్మణ్, యాదగిరి నాయక్, జంగయ్య, మాసయ్య, ఆది విష్ణు, విద్యావతి, బాబమ్మ, కృష్ణమ్మ, గంగమ్మ, నర్సింహులు, మ్యాతరి మధు, ఎం జె వినోద్, ఎన్ ఆంజనేయులు, కేశవులు రాజు ,ఎర్రమన్న బాలరాజు మాదిగ, ఆది శ్రీనివాసులు మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

## బాబా ఇంట రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి, బాలాజీ సింగ్



**ఆమనగల్లు, మార్చి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్లు పట్టణానికి చెందిన కేఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్ బాబాకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మరియు టిపిసిసి అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి బాబా స్వగృహాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ వేడుకల సందర్భంగా, బాబా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే నారాయణరెడ్డి మరియు బాలాజీసింగ్‌ను మర్యాదపూర్వకంగా సత్కరించి, ఆతిథ్యాన్ని అందించారు. పండుగ సందర్భంగా కృతజ్ఞతా భావంతో స్వాగతం పొందిన నేతలు, పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచారు. ఈ ప్రత్యేక సందర్భంలో స్థానిక ఎస్సై వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ధనంజయ, ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాళ్ల రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్, కృష్ణా నాయక్, ఎన్ఎస్యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫరీద్, సలీం, శివలింగం, మాజీ సర్పంచ్ సత్యం, డేవిడ్, సురేష్, సాదిక్, సత్తార్, అజీజ్, అంబులెన్స్ శీను, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి, సామరస్యానికి ప్రతీకగా పర్వదిన వేడుకలు



**ఆమనగల్లు, మార్చి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్లు పట్టణంలోని ఈద్గా వద్ద రంజాన్ వేడుకలు అత్యంత శ్రద్ధా భక్తులతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ ప్రత్యేక సందర్భానికి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు హాజరై, ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ వేడుకల అనంతరం, మైనార్టీ నాయకుడు మరియు బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎంఏ ఖలీల్ నివాసంలో జరిగిన రంజాన్ కార్యక్రమంలో కూడా గుర్రం కేశవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం కుటుంబాలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.ద


## భక్తి శ్రద్ధలతో ఈదుల్ ఫితర్ ప్రార్థనలు

**కడ్తాల్,మార్చి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**



కడ్తాల్ మండల కేంద్రముతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు సోమవారం ఈదుల్ ఫితర్ ప్రార్థనలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రము లోని ఈద్గా వద్ద మౌలానా జహిరుద్దీన్ ఆధ్వర్యంలో రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈదుల్ ఫితర్ ప్రార్థనల సందర్భంగా నమాజ్ కు వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మసీదు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. చలువ పందిళ్ళు తో పాటు త్రాగు నీటి సౌకర్యం కల్పించారు. ప్రపంచం లోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పాడి పంట అభివృద్ధి చెందాలని అల్లాను ప్రార్థించారు. సీఐ శివ ప్రసాద్, ఎస్ఐ వర ప్రసాద్, ప్యాక్స్ ఛైర్మెన్ గంప వెంకటేష్ గుప్త, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, పీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు యాట నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, చేగూరి వెంకటేష్, బిచ్యా నాయక్, రామకృష్ణ, ఎర్రోళ్ల రాఘవేందర్, బిక్య నాయక్, సత్యం, రాజేష్, రామచంద్రయ్య, బాను కిరణ్, మాధవులు ఈద్గా వద్ద కు చేరుకొని ముస్లిం సోదరులకు శుభా కాంక్షలు తెలిపారు. మసీదు కమిటీ ఆధ్వర్యంలో నాయకులు అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మసీదు కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్, ఉపాధ్యక్షులు జావిద్, నాయకులు లాయక్ అలి జహంగీర్ అలి, జహంగీర్ బాబా, ఇర్షద్, అబ్దుల్ వహాబ్, గౌస్ , మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# షాట్ సర్క్యూట్ వల్ల భారీగా ఆస్తి నష్టం










**కల్వకుర్తి, మార్చి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ లో ఉంటున్న అప్నా బజార్ ఆయిల్ డిపో,కంప్యూటర్ రిపేరింగ్ షాప్ లు షాట్ సర్క్యూట్ ద్వారా భారీగా ఆస్తి నష్టం జరిగిందని షాప్ యజమాని రఘు తెలిపారు. సుమారు అర్ధరాత్రి 2.30 గంటల సమయంలో షాప్ కాలిపోతుందని ముందు షాప్ అతను ఫోన్ చేయడం వల్ల లేచి చూశామని,అప్పటికే బాగా ఎగిసి పడుతున్న మంటలు,బాగా పొగ రావడంతో బకిట్లతో నీళ్లు పొసే ప్రయత్నం చేశామని తెలిపారు.అగ్ని మాపక సిబ్బందికి కాల్ చేయడంతో 3 గంటల సమయం వరకు వచ్చి మంటలను అదుపు చేశారు అని అన్నారు. ఆ సమయంలో కరెంట్ సరఫరా నిలిచిపోయేలా అధికారులకు సమాచారం ఇచ్చామని తెలిపారు.సిబ్బంది స్పందించడంతో ప్రాణ నష్టం జరుగలేదని,ఆస్తి నష్టం 40 నుండి 50 లక్షల వరకు ఉంటుందని చెప్పారు.ఎక్కువగా పైన ఉన్న షాప్ లో ల్యాప్టాప్లు,కంప్యూటర్ హార్డ్ డిస్క్ లు, కంప్యూటర్ పరికరాలు,రిపేరు వంటి లాప్ టాప్లు చాలా ఉన్నాయి అని,అవి అన్ని పూర్తిగా కాలిపోయాయని తెలిపారు.

# ఆలయాలు భక్తులకు శరణాలయమా, దుర్మార్గులకు అడ్డాలా?

- ఊరుకొండ ఘటనుఇంకెన్ని జీవితాలు నాశనం కావాలి?
- దేవాలయాల్లోనూ రక్షణ లేకపోతే, ఇక ఎక్కడ?
- ఊరుకొండ పేట ఘటనపై తీవ్రంగా స్పందించిన ప్రజా ఏక్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోనాల శ్రీనివాస్



**హైదరాబాద్, మార్చి 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భక్తులకు ఆధ్యాత్మికత, ధర్మబద్ధమైన ఆరాధనకు కేంద్రమైన ఆలయాలు, ఇప్పుడు మహిళలకు అసురక్షితంగా మారిపోతున్నాయా? నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన అమానుష ఘటన అందర్నీ ఉలిక్కిపడేలా చేసింది. ఓ మహిళపై ఆలయంలోనే సామూహిక అత్యాచారం జరగడం, మన సమాజానికి మాయని మచ్చగా మారింది. ఈ దారుణ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజా ఏక్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోనాల శ్రీనివాస్, "దేవాలయాల్లోనే మహిళలకు రక్షణ లేకపోతే, ఇంకెక్కడ భద్రత ఉంటుంది?" అంటూ ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రశ్నించారు. నిందితులను ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని, ఆలయాల భద్రతను మరింత బలోపేతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**-ప్రభుత్వ మౌనంయఅపరాధులకు ఉత్సాహం!**

ఈ ఘటన ఒకసారి జరుగుతే మరోసారి జరగదు అనే గ్యారంటీ ఎవరిదీ? ఆలయాల వద్ద కనీస భద్రత లేకపోవడం, రాత్రి వేళ మహిళలకు రక్షణ కరవవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం.

**బోనాల శ్రీనివాస్ ప్రశ్నలు:**

-ఆలయాల్లో సీసీ కెమెరాలు, పోలీసు భద్రత ఎందుకు సమర్థవంతంగా ఉండడం లేదు?

-ఇలాంటి ఘోరాలకు పాల్పడే దుర్మార్గులకు తక్షణమే ఉరిశిక్ష విధించకుండా మృదుస్వభావం ఎందుకు?

-ఆలయాల పట్ల భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చట్టాలను మరింత కఠినతరం చేయలేరా?

**ఆలయాల భద్రతుప్రభుత్వం తక్షణమే స్పందించాలి!**

భక్తులకు భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. ఆలయాల్లో సీసీ కెమెరాలు, ప్రత్యేక భద్రతా సిబ్బంది నియామకం, రాత్రివేళ గస్తీ విధానం వంటి చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని బోనాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**ఇదే చివరి ఘటన కావాలి!**

ఊరుకొండ ఘటనను తేలికగా తీసుకుంటే, భవిష్యత్తులో ఇలాంటి దుర్మార్గ సంఘటనలకు లెక్కే ఉండదు. ఇకనైనా ప్రభుత్వం మేల్కొని ఆలయాల భద్రతను నిర్ధారించాలి! నిందితులను కఠినంగా శిక్షించి, భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టాలి!

# ఏప్రిల్ 26న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో మహనీయుల జాతర



**కల్వకుర్తి, మార్చి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఈ రోజు కల్వకుర్తి బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆధ్వర్యంలో ఏప్రిల్ 26న నిర్వహించనున్న మహనీయుల జాతర గోడ పత్రికను అంబేద్కర్ చౌరస్తాలో విడుదల చేశారు. ఇ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న మాట్లాడుతూ నూటికి 93 శాతంగా ఉన్న బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా మహనీయుల జాతర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్న రిజర్వేషన్ నియోజకవర్గాల్లో తప్ప, జనరల్ నియోజకవర్గాల్లో బహుజనులకు ప్రాతినిధ్యం పెద్దగా లేదనీ విమర్శించారు. ఎంఎల్ఏ, ఎంపీ, ఎంఎల్సీ సీట్లతో పాటు రాష్ట్రంలో ముఖ్యమంత్రి - దేశంలో ప్రధానమంత్రి పీఠంపై బహుజనులు కూర్చుంటేనే బహుజనులకు అవసరమైన చట్టాలు, కేంద్ర - రాష్ట్ర బడ్జెట్లో అవసరమైనన్ని నిధులు వస్తాయని పేర్కొన్నారు. అధికారం ఆధిపత్య వర్గాల చేతుల్లో ఉన్నన్ని రోజులు బహుజనులు స్కీంల కోసమే వేచి చూడాలని అన్నారు. ఆధిపత్య వర్గాల నాయకులు ఏమో స్కాంలు చేస్తూ, అధికార మార్పిడి చేసుకుంటూ ఉంటారని దుయ్యబట్టారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ఓట్లు మావి సీట్లు మీవా అన్న నినాదంతో బహుజనులు పాలకులు అయ్యారని అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో బిఎస్పీ ఉద్యమిస్తుందని అన్నారు. మహనీయుల జాతర సభకు బిఎస్పీ ఎంపీ, నేషనల్ కో ఆర్డినేటర్ రాంజీ గౌతమ్ గారు ముఖ్య అతిథిగా విచ్చేస్తారని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 26న జరిగే మహనీయుల జాతరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మరియు అగ్రకుల పేదలు పెద్ద ఎత్తున్న హాజరై విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఇ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర ఈ.సి మెంబర్ వర్కాల ధనుంజయ్, జిల్లా ఇంచార్జ్ పృథ్వీరాజ్, జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ హర్ష ముదిరాజ్, అంబేద్కర్ జాతర ఫౌండర్ సుధాకర్, అసెంబ్లీ ఇంచార్జ్ లు ఎట్టి ఆంజనేయులు, రమేష్, కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు ధన్నారం బాలు. ఉపాధ్యక్షులు ప్రవీణ్. కోశాధికారి గురిగిళ్ళ మహేష్.నాగర్ కర్నూల్ అసెంబ్లీ అధ్యక్షులు కళ్యాణ్, ప్రధాన కార్యదర్శి మడుపు నాగేష్, కోశాధికారి భాస్కర్, కల్వకుర్తి సోషల్ మీడియా ఇంచార్జ్ నర్సింహ్మా , పాల్గొన్నారు.

# ఇదే చివరి ఘటన కావాలి!

**- సామాజిక కార్యకర్తనరేష్ దండు**






**హైదరాబాద్, మార్చి 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** "ఊరుకొండ ఆలయంలో జరిగిన అమానుష ఘటన మన సమాజం తలదించుకునేలా చేస్తోంది. ఆలయాలు భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రాలు కావాలి గానీ, అసాంఘిక శక్తుల అడ్డాగా మారకూడదు!" అని సామాజిక కార్యకర్త నరేష్ దండు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన, "దేవాలయాల్లోనే మహిళలకు రక్షణ లేకపోతే, ఇంకెక్కడ భద్రత ఉంటుంది?" అని ప్రశ్నించారు. "ఇలాంటి దారుణాలకు పాల్పడే నిందితులను కఠినంగా శిక్షించకపోతే, భవిష్యత్తులో మరిన్ని అమానుష ఘటనలు చోటుచేసుకునే ప్రమాదం ఉంది. భక్తులకు భద్రత లేకుంటే, దేవాలయాల పవిత్రతకే ముప్పు వస్తుంది. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆలయాల వద్ద భద్రతను మరింత పటిష్టం చేయాలి" అని నరేష్ దండు డిమాండ్ చేశారు.

**ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక!**

"ప్రభుత్వం ఆలస్యం చేసిన ప్రతిసారీ, మరో అమాయకురాలి జీవితం నాశనం అవుతోంది. ఇకనైనా మేల్కొని ఆలయాల భద్రతను కట్టుదిట్టం చేయాలి, మహిళలకు రక్షణ కల్పించాలి, నిందితులకు కఠిన శిక్షలు విధించాలి!" అని నరేష్ దండు హెచ్చరించారు.

'ఆలయాల భద్రత అంటే భక్తుల విశ్వాసానికి రక్షణ. అది కాపాడటంలో ప్రభుత్వం విఫలమైతే, ప్రజల ఆగ్రహానికి తట్టుకోలేని పరిస్థితి వస్తుంది!" అని ఆయన స్పష్టం చేశారు.

# మల్లెపల్లి జగన్‌కు డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని దళిత సంఘాల డిమాండ్



కల్వకుర్తి, మార్చి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)

ప్రముఖ న్యాయవాది మరియు నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లెపల్లి జగన్‌కు డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని దళిత సంఘాలు పెద్ద ఎత్తున కార్యాచరణ చేపట్టాయి. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందించాలని నిర్ణయించారు. మల్లెపల్లి జగన్ కాంగ్రెస్ పార్టీకి నిరంతరం పాటుపడే వ్యక్తిగా, పార్టీ కార్యకర్తలతో నిత్య సమావేశాలు నిర్వహిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన రాత్రింబగళ్లు కష్టపడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని లక్ష్యంగా పని చేశారు. ఇటీవల పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయాలని తపన పడిన జగన్‌కు టికెట్ కేటాయించకపోయినా, పార్టీ విజయమే తన లక్ష్యమని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా చూడాలని తన ఆశయాన్ని వ్యక్తం చేశారు. డిసిసి అధ్యక్ష బాధ్యతలు మల్లెపల్లి జగన్‌కు అప్పగిస్తే, దళిత సామాజిక వర్గం కాంగ్రెస్ పార్టీకి మరింత అండగా నిలుస్తుందని, జిల్లాలో సమన్వయంతో పని చేయగలిగే నాయకుడిగా ఆయనకు డాక్టర్ మల్లు రవి ఆశీస్సులు కూడా ఉన్నాయని దళిత సంఘాలు పేర్కొన్నాయి.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న బిజెపి కన్వీనర్ నాయకులు శేఖర్ రెడ్డి



**కల్వకుర్తి, మార్చి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కల్వకుర్తి పట్టణంలో బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా నాయకుడు డాక్టర్ రహీమతుల్లా ఇంట్లో రంజాన్ పర్వదిన సందర్భంగా ప్రత్యేక విందు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ వేడుకలో బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ సీనియర్ నాయకుడు యెన్నం శేఖర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుర్గాప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు ఆదోజు శ్రీనివాసచారి, పట్టణ అధ్యక్షులు బాబిదేవ్, వెల్దండ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కురిమి యాదగిరి పరమేష్, బిజెపి సీనియర్ నాయకులు రామస్వామి, దేవేందర్, నరసింహ, రవి గౌడ్, దేవేందర్ శ్రీశైలం, పెద్దయ్య తదితరులు ఈ విందులో పాల్గొన్నారు.

# ఊరుకొండ ఘటన అత్యంత బాధాకరం

**-ఆదోని శ్రీనివాసచారి**



**ఊరుకొండ, మార్చి 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఊరుకొండ మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఆదివారం తెల్లవారుజామున ఓ వివాహిత మహిళపై జరిగిన సామూహిక అత్యాచారం సంఘటన తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. ఈ విషాదకర ఘటనపై బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆదోని శ్రీనివాసచారి తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనలో నిందితులు ఊరుకొండ పేట గ్రామానికి చెందిన వారిగా గుర్తించబడ్డారు. ప్రస్తుతం ఆరుగురు నిందితులు పోలీసుల అదుపులో ఉండగా, ఇద్దరు పరారీలో ఉన్నట్లు సమాచారం అందింది. నిందితుల్లో ఒకరు ఆలయ ఉద్యోగిగా ఉండడం కలకలానికి దారితీసింది. శ్రీనివాసచారి మాట్లాడుతూ, "ఇలాంటి దారుణ ఘటనలు మహిళల భద్రతపై ఆందోళన కలిగిస్తున్నాయి. నిందితులు ఏ పార్టీకి చెందిన వారైనా, ఎంతటి వ్యక్తులు అయినా కఠినంగా శిక్షించాలి. ఆలయాల వద్ద కూడా మహిళలకు రక్షణ లేకపోవడం విచారకరమైన పరిస్థితి" అని అన్నారు. అతను, నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రంగనాథ్కు ఘటనపై తక్షణ చర్యలు తీసుకుని, నిందితులకు కఠినమైన శిక్షలు విధించాలంటూ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన పిసిసి ప్రతినిధి సత్యం రావు

మార్చి 31 శేరి లింగంపల్లి ప్రతినిధి (నీలగిరి ఎక్స్ ప్రెస్)

శేరిలింగంపల్లి నియోజకవర్గం పిసిసి ప్రతినిధి సత్యం రావు శేరిలింగంపల్లి నియోజకవర్గ ముస్లిం మైనారిటీ నాయకులైన తనియోజకవర్గ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ మియాపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఇలియాస్ షరీఫ్ తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిటీ వైస్ చైర్మన్ జమీర్ ఇంటికి వెళ్లి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈసందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో పాటు యూత్ కాంగ్రెస్ సేవాదళ్ మైనారిటీ నాయకులుతో కలిసికార్యక్రమంలో పాల్గొన్నారు